క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ములుగు రూరల్ : మండలంలో విద్యుత్ మరమ్మతుల కారణంగా కాశిందేవిపేట ఫీడర్‌కు నేడు(బుధవారం) నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ ఏఈ రవి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 08 గంటల నుంచి మధ్యాహ్నం1 గంటల సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ అంతరాయానికి వినియోగదారుల సహకరించాలనాని కోరారు.

సాయం అందేలా చూస్తాం..

ములుగు: కాశిందేవిపేట గ్రామానికి చెందిన గుండాల భాస్కర్ ఈ నెల 29న ద్విచక్రవాహనంపై వెళ్తుండగా జననీ ఆస్పత్రి సమీపంలో అడవిపంది ఢీ కొట్టింది. ఈ ఘనటలో గాయాలు కాగా ఆస్పత్రికి తరలించి వైద్యం అందించారు. భాస్కర్ మోకాలికి దెబ్బతగలడంతో ఈ విషయాన్ని మంగళవారం మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, కాశిందేవిపేట బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు భూక్య అమర్‌సింగ్ అటవీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారు సానుకూలంగా స్పందించి సహాయం అందిస్తామని హామీ ఇచ్చారని గోవింద్‌నాయక్ తెలిపారు. భాస్కర్‌కు సాయం అందేలా చూస్తామని పేర్కొన్నారు.

ఆర్థిక సాయం



ములుగు రూరల్: మండలంలోని అబ్బాపూరం గ్రామానికి చెందిన ఉయ్యాల బాబు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను సుప్రజ ఆస్పత్రి ఎండీ విజయ్‌కుమార్‌గౌడ్, కేజీకెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట తాళ్ళపల్లి రామస్వామి, సంఘం వరంగల్ అధ్యక్షుడు నర్సయ్య, రవిగౌడ్ తదితరులు ఉన్నారు.

పందుల చోరీ

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో శ్రీరాముల పోచం అనే పందులను ఆదివారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు కారులో దొంగిలించుకొని పరారయ్యారు. వివరాలు ఇలా ఉన్నాయి.. కాళేశ్వరంలోని గుండం చెరువు కట్టమీద ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో గుర్తు తెలియని కొందరు వ్యక్తులు వలలు అడ్డం పెట్టి మూడు పందులను కారులో ఎక్కించుకొని తీసుకువెళ్లారు. అక్కడి సీసీ కెమెరాలో పందులు దొంగిలించినట్లు నిక్షిప్తం అయింది. కారుకు నంబర్‌ప్లేట్‌రు కనిపించకుండా మసిపూసినట్లు ఉంది. ప్రస్తుతం మూడింటి విలువ రూ. 60వేలు ఉంటుందని బాధితుడు తెలిపాడు. ఈమేరకు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కాగా, ఎమినిది నెలల కిందట ఇదే పోచంకు చెందిన 10 పందులను దొంగిలించుకుపోయారు. వాటి విలువ రూ. 2లక్షల వరకు ఉంటుందని తెలిపాడు. పోలీసులు దొంగలను గుర్తించి తనకు న్యాయం చేయాలని కోరాడు.

అనారోగ్యంతో యువకుడి మృతి



భూపాలపల్లి రూరల్: అనారోగ్యంతో చికిత్స పొందుతూ.. యువకుడు మృతి చెందిన భూపాలపల్లి పట్టణంలోని కృష్ణకాలనీలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు, మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణకాలనీకి చెందిన సిరికొండ శ్రీనివాస్ (22) మద్యానికి బానిసయ్యాడని తెలిపారు. దీంతో లివర్‌కు చెడిపోయి జిల్లా కేంద్రంలోని 100 పడకల ఆస్పలో చికిత్స పొందుతూ మృతి చెందాడన్నారు. మృతుడు అవివాహితుడు కాగా తండ్రి ఉన్నాడు. తల్లి ఇటీవల కాలంలో మృతి చెందింది. గుడుంబా తాగడం వల్ల కాలనీలో సంవత్సర కాలంలో సుమారుగా ఆరుగురు మృతి చెందినట్లు కాలనీవాసులు తెలిపారు. అధికారులు కృష్ణకాలనీలోని గుడుంబా సావరాలపై దాడులు నిర్వహించి అరికట్టాలని కోరుతున్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి..

భూపాలపల్లి రూరల్: ఇంట్లో భార్యతో గొడవపడి మనస్తాపంతో పురుగుల మందు తాగి వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం భూపాలపల్లి పట్టణంలోని సుభాష్ కాలనీలో చోటు చేసుకొంది. పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం .. సుభాష్‌కాలనీకి చెందిన రేవెల్లి రమేశ్ (35)ఆటో డ్రైవర్‌గా పని చేస్తూ భార్య సృజనతో కలిసి జీవనం సాగించేవాడు. భార్య అతడితో గొడవపడి వారం రోజుల క్రితం పుట్టింటికీ వెళ్లింది. దీంతో మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి బావ కేతిరి పోశాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా, మృతికి గల కారణాలను మృతుడు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో ఆ వీడియో చక్కర్లు కొడుతుంది.



వాజేడు: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు



వెంకటాపురం(ఎం)లో..



మంగపేట: విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

అంగవైకల్యం అభివృద్ధికి అడ్డుకాదు

● ఎంఈఓ కొయ్యడ మల్లయ్య

ఏటూరునాగారం: అంగవైకల్యం అభివృద్ధికి అడ్డు కాదని ఎంఈఓ కొయ్యడ మల్లయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులను ప్రతి రోజు భవిత సెంటర్‌కు పంపించాలన్నారు. ఐర్పీలు వారికి విద్యాబోధించి సైగల ద్వారా ఆట పాటలతో విజ్ఞానం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్‌ఎస్ హెడ్మాస్టర్ సాంబశివరావు, స్పెషల్ ఎడ్యుకేటర్ టీచర్ల సతీష్, స్వరూప, రమేష్, సీఆర్‌పీలు శ్రీధర్ నాయక్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

వెంకటాపురం(ఎం): దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని ఎంఈఓ ప్రభాకర్ పిలుపునిచ్చారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మండలస్థాయి దివ్యాంగులకు ఆటలపోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేల్పుకొండ రవీందర్, ఉపాధ్యాయులు కిరణ్‌కుమార్, రాజయ్య, వేణు, చెన్న కేశవులు, ఐఆర్పీలు గంగాధర్, సుకన్య, సీఆర్పీ కుమార్ పాడ్య పాల్గొన్నారు.

వాజేడు: ప్రతీ విద్యార్థి తల్లిదండ్రులకు పేరు తీసుకువచ్చేలా చక్కగా చదువుకోవాలని వాజేడు ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని కాచారం పాఠశాలలో మంగళవారం దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, రాంబాబు, దుర్గానంద్, లక్ష్మి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మంగపేట: మండల కేంద్రంలోని మంగపేట జెడ్పీ ఉన్నత పాఠశాలనుంచి విద్యార్థులతో విద్యావనరుల కేంద్రం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యావనరుల కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు క్యారంబోర్డు, మ్యూజికల్ చైర్ తదితర క్రీడా పోటీలను నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు తిమ్మంపేట స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం సత్యనారాయణ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఐఆర్పీ బి.కల్యాణి, ఎంఆర్సీ సిబ్బంది శ్రీధర్, బాలక్రిష్ణ, విశ్వనాథ్, నగేష్, ఉపాధ్యాయులు సతీష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాజుపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో..

మండలంలోని రాజుపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం బానోతు బాలాజీ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలోని దివ్యాంగ ఉపాధ్యాయుడు, ముగ్గురు విద్యార్థులను మంగళవారం ఉపాధ్యాయుల బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం బాలాజీ మాట్లాడుతూ.. దివ్యాంగులను ఎవరుకూడా చిన్న చూపు చూడకుండా వారిపై ప్రేమను చూపుతూ గౌరవించాలన్నారు. ఉపాధ్యాయులు నాగమణి, జమున, పద్మ, మహాదేవి, సుజాత, రాజ్యలక్ష్మి, పావని, ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్, పోషన్న, రాజన్న, రామారావు, గణేష్, సురేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట: దివ్యాంగ పిల్లల అభివృద్ధిలో తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని తహసీల్దార్ సృజన్ కుమార్ అన్నారు. మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈఓ గోంది దివాకర్ ఆధ్వర్యంలో దివ్యాంగ పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా తహసీల్దార్ సృజన్ కుమార్, ఎంపీడీఓ జవహర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రతి దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రఘురాం, రమేశ్, ప్రవళిక, ఫిజికల్ డైరెక్టర్, సిబ్బంది విష్ణు, పుష్ప, సుభద్ర పాల్గొన్నారు.



మంగపేట: ఉపాధ్యాయుడిని, దివ్యాంగ విద్యార్థులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



ఏటూరునాగారంలో..



గోవిందరావుపేటలో..

కలప పట్టివేత



స్వాధీనం చేసుకున్న కలపబండ్లు

వెంకటాపురం(ఎం): మండలంలోని బండ్లపహాడ్ సమీప అటవీప్రాంతం నుంచి 5 ఎండ్ల బండ్లలో లక్షా యాభై వేల రూపాయాల విలువ చేసే కలపను అక్రమంగా తరలిస్తుండగా స్వాధీనం చేసుకోని ములుగు రేంజ్ కార్యాలయానికి తరలించినట్లు ములుగు ఎఫ్ఆర్ఓ శంకర్ తెలిపారు. వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన రజాకర్, రాజు, రమేశ్, లచ్చుమల్లు, శంకర్‌లు ఐదు ఎండ్లబండ్లలో ఏడు దిమ్మెలు భూపాలపల్లి జిల్లా దూదేకులపల్లి నుంచి అక్రమంగా తీసుకొని వస్తుండగా తమకు అందిన సమాచారం మేరకు బండ్లపహాడ్ వద్ద దాడి చేసి పట్టుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది యాకూబ్ జానీ, రంజిత్, హనుమంతు, రాజేశ్వరి, శివశంకర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం



ఎస్సైకి చెక్కు ఇస్తున్న మధుకర్‌రెడ్డి

కాటారం: పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న సీసీ కెమెరాల కోసం వ్యాపారులు, నాయకులు, యువకులు, ప్రజలు తమ వంతు సహకారం అందిస్తున్నారు. ఇందులో భాగంగా మండల కేంద్రానికి చెందిన సింగిరెడ్డి మధూకర్‌రెడ్డి సీసీ కెమెరాల కోసం రూ.10 వేల విలువ గల చెక్కును విరాళంగా ఎస్సై మ్యాక అభినవ్‌కు మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం విరాళాలు ఇవ్వడానికి ముందుకు రావడం అభినందనీయం అన్నారు.

విజయోత్సవాల పేరుతో ప్రజాధనం వృథా



కరపత్రం విడుదల చేస్తున్న నాయకులు

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు బలరాం

ములుగు రూరల్: ప్రజాపాలన విజయోత్సవాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాధనం వృథా చేస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బలరాం అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు 66 మోసాల పేరుతో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్న హామీలను అమలు చేయలేదని అన్నారు. నేడు(బుధవారం) ములుగు, వెంకటాపురం(ఎం), గోవిందరావుపేట మండలాలలో, రేపు(గురువారం తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, కరన్నాయిగూడెం మండలాల్లో బైక్ ర్యాలీలు నిర్వహించి కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామని అన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర కృష్ణవేణి నాయక్, రవింద్రాచారి, నరేష్, రవిందర్‌రెడ్డి, జవహర్, సుధాకర్‌రెడ్డి, బుచ్చయ్య, స్వరూప, నాగరాజు, వెంకన్న, శ్రీనివాస్, సత్యం, సాంబశివరెడ్డి, హరీష్ ఉన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

● సామ రామచంద్రారెడ్డి

గోవిందరావుపేట: ఏటూరునాగారం మండల కేంద్రంలో డిసెంబర్ 6, 7వ తేదీల్లో నిర్వహించే సీపీఎం పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం(ఐ) తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సహాయ కార్యదర్శి సామ రామచంద్రారెడ్డి అన్నారు. పస్రా గ్రామంలోని సీపీఎం కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు గుండు రామస్వామి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి రాబోయే రోజుల్లో ప్రజా ఉద్యమాలు నిర్వహించేందుకు మహా సభలో చర్చిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామచంద్రారెడ్డి

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● ఏఎస్సై కుమారస్వామి

టేకుమట్ల: అసాంఘిక వ్యక్తులపై ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని ఏఎస్సై దాట్ల కుమారస్వామి అన్నారు. మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో మంగళవారం మండలంలోని వెల్లంపల్లిలో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అనుమానితుల పూర్తి వివరాలను తెలుసుకుని వదిలిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారికి ఆశ్రయం కల్పించొద్దని సూచించారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం ఉండాలంటే ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఆయన వెంట సివిల్, టీఎస్ఎస్పీ కానిస్టేబుళ్లు ఉన్నారు.



వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఏఎస్సై

బియ్యం అందజేత

చిట్యాల: మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లి(సీ) గ్రామానికి సద్దునూరి భద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని అదే గ్రామానికి చెందిన అంబేడ్కర్ నగర్ అభివృద్ధి కమిటీ సభ్యులు మంగళవారం పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యంతో పాటు రూ.2,200ల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు పుల్ల సతీష్‌కుమార్, గ్రామస్తులు పుల్ల మల్లయ్య, దూడపాక సాంబయ్య, కనకం తిరుపతి, పుల్యాల సురేష్, లద్దునూరి ప్రభు, సదయ్య, కుమార్, దేవేందర్, శ్రీకాంత్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



బియ్యం, నగదు అందిస్తున్న కమిటీ సభ్యులు

జిల్లా కమిటీలో చోటు



టేకుమట్ల: మండలంలోని సుబ్బక్కపల్లి గ్రామానికి చెందిన రేనుకుంట్ల సంపత్‌కు ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీలో చోటు దక్కింది. సంపత్ నాలుగు సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి, అధికార ప్రతినిధి, మండల ఇన్‌చార్జ్‌గా విధులు నిర్వర్తించాడు. ఆయన సేవలను గుర్తించి జిల్లా కమిటీలో చోటు కల్పించినట్లు జిల్లా అధ్యక్షుడు అంబాల చంద్రమౌళి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ.. మండల నాయకుడిగా పని చేసిన తను జిల్లా కమిటీలో చోటు దక్కడంపై బాధ్యత మరింత పెరిగిందని అన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి



వంటసామగ్రిని పరిశీలిస్తున్న వెంకటేశ్వర్లు

కాటారం: విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని వేడిగా వండిన పదార్థాలను అందించాలని మహాముత్తారం మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు పాఠశాల సిబ్బందికి సూచించారు. మండలంలోని మాదారంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను మంగళవారం ప్రత్యేకాధికారి తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలు, సౌకర్యాలు, తరగతి గదుల నిర్వహణ, పారిశుద్ధ్యం, వంటగది, డైనింగ్ హాల్, ఆహారపదార్థాల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

'చర్య తీసుకోవాలి'

భూపాలపల్లి రూరల్: ఉపాధ్యాయుల బదిలీ విషయంతో నిబంధనలు పాటించని అధికారులపై చ ర్య తీసుకోవాలని రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్)జిల్లా అధ్యక్షుడు తిరుపతి మంగళవారం ఒక ప్రటకనలో ప్రభుత్వాని డిమాండ్ చే శారు. ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీల్లో కొందరు ఉపాధ్యాయులు స్పౌస్ పాయింట్స్ దుర్వినియోగపరచి వారికి అనుకూలమైన ప్రాంతా లను కోరుకున్నారని తెలిపారు. దీని వల్ల మిగతా ఉ ద్యోగులు నష్ట పోయారని తెలిపారు. ఈ విషయంపై యూనియన్ ఆధ్వర్యంలో పలుమార్లు జిల్లా విద్యాశాఖాధికారికి ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యకం చేశారు.

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

● ఎమ్మెల్యే సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్: పేదలకు సీఎంఆర్‌ఎఫ్ వరమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 245 మంది బాధితులకు రూ.75 లక్షల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి ప్రాధాన్యం కల్పించిందన్నారు. ఆరోగ్యశ్రీని రూ.10 లక్షలవరకు పెంచామని, ఆరోగ్య శ్రీలో లేని చికిత్సలకు సీఎంపీఎఫ్ చెక్కులు అందించి ఆదుకోవడం జరుగుతుందన్నారు. అంతకుమందు పట్టణంలోని సాయిబాబా దేవాలయ 10 వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుభాష్‌కాలనీలో రామాలయం వద్ద సైడ్ కాల్వల నిర్మాణం, రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, శిరుప అనిల్, ముంజాల రవీందర్, నాయకులు బుర్ర కొమురయ్య, అప్పం కిషన్, రాంనేని రవీందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంకరి రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

'మంద కృష్ణను విమర్శిస్తే సహించేది లేదు'

కాళేశ్వరం: మందకృష్ణ మాదిగను విమర్శిస్తే సహించేది లేదని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేశ్ అన్నారు. మహదేవపూర్ మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకుల దిష్టిబొమ్మతో నిరసన కార్యక్రమాన్ని బెల్లంపల్లి సురేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రధాన చౌరస్తా గుండా చావు డప్పులతో శవయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మందకృష్ణ మాదిగ మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తు వర్గీకరణలు అడ్డుకుంటే తరిమితరిమి కొడతామన్నారు. ఊసరవెల్లిలా పార్టీలు మార్చిన ఘనత చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ కుటుంబానిదే అని గుర్తు చేస్తూ ఇప్పటికైనా వర్గీకరణకు సహకరించాలని పేర్కొన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా సభలు పెట్టి మంత్రి పదవి కోసం బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని ఇలాంటి బ్లాక్ మెయిల్ రాజకీయాలు ఉపేక్షించలేదని విమర్శించారు. ఎంఎస్పీ మండల అధ్యక్షుడు జిల్లెల నాగరాజు, తుడిచేర్ల దుర్గయ్య నాయకులు తదితరులు ఉన్నారు.



నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీస్ నాయకులు

మహిళలపై దాడులకు వ్యతిరేకంగా పోరాడాలి

గంగారం : మహిళలపై జరుగుతన్న దాడులకు వ్యతిరేకంగా పోరాడుదామని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఊకే పద్మ అన్నారు. గంగారం మండల కేంద్రంలోని ప్రగతిశీల మహిళా సంఘం పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో సమాజంలో మహిళలపై జరుగుతున్న లైంగిక వేదింపులు, ప్రేమోన్మాద, వరకట్నపు దాడులు మహిళలపై అత్యాచారాలు సంబంధించిన విషయాలపై గంగారం మండల కేంద్రంలో మహిళలతో మాట్లాడారు. అనంతరం ప్రగతిశీల మహిళా సంఘం పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో గంగారం టౌన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వజ్జ సమ్మక్క, గంగారం మాజీ ఎంపీటీసీ చింత రమ, సుభద్ర, నర్సక్క, జయసుద, సుమ్మక్క, రాధిక, రమ, కరుణ, రజిత, బుచ్చమ్మ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

నర్సంపేట : విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గురుకుల బాట కార్యక్రమం చేపట్టినట్టు బీఆర్‌ఎస్ నాయకుడు సదిరం వినయ్, బీఆర్‌ఎస్‌వీ పట్టణ అధ్యక్షుడు దేవోజు హేమంత్ తెలిపారు. పట్టణంలోని మైనార్టీ గురుకుల స్కూల్, కళాశాలతోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ బాలికల, బాలుర హాస్టళ్లను వారు మంగళవారం సందర్శించి సమస్యలపై అధ్యయనం చేశారు. అనంతరం వినయ్, హేమంత్ మాట్లాడారు. హాస్టళ్లలో మెనూ అమలు కావడం లేదని, మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ఇతర సమస్యలు వేధిస్తున్నాయని తెలిపారు. బీఆర్‌ఎస్‌వీ హెల్ప్‌లైన్ నంబర్‌ను నోటీస్ బోర్డుకు అతికించారు. విద్యార్థులు పాఠశాలలో ఏమైన సమస్యలను హెల్ప్‌లైన్ నంబర్‌కు వాట్సాప్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌వీ నాయకులు సందీప్, శ్రీకాంత్, రవీందర్, భోలే బాషా, సామల ఉషా కిరణ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.